# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 378 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 9-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బీజేపీతో ములాఖత్

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

**గాంధీనగర్**

గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా

-మిగతా 2 లో




## మహిళా శక్తితో రాష్ట్రానికి

# చంద్రగ్రహణం వీడింది

- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్నగా మాటిస్తున్నా..కోటీశ్వరులను చేస్తా
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళాశక్తి సభలో సీఎం రేంవత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు.

-మిగతా 2 లో



## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- నితిన్ గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి

-మిగతా 2 లో



## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే

- బీజేపీకి బీ టీమ్‌గా మారిన బిఆర్ఎస్
- అఖిలపక్షం పెట్టండని అంటూ..డుమ్మా కొట్టారు
- రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే

-మిగతా 2 లో



## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

- అఖిలపక్ష భేటీలో డిప్యూటి సీఎం భట్టి పిలుపు

**హైదరాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస

-మిగతా 2 లో

## అఖిలపక్షానికి రెండు

# పార్టీల డుమ్మా

- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

**హైదరాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్

-మిగతా 2 లో



## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి


అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ రఘునందన్ సవాల్

**హైదరాబాద్,**

ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం,

-మిగతా 2 లో



## మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

- అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి
- మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు

**ఒంగోలు, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు.

-మిగతా 2 లో

# మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

(మొదటి తరువాయి)

'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.

గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు.

గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు.

ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

(మొదటి తరువాయి)

చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు.

హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారం

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ÷ఖజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

(మొదటి తరువాయి)

మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు.

## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

(మొదటి తరువాయి)

పని చేస్తున్నారని ్ర÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

(మొదటి తరువాయి)

నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷-జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

(మొదటి తరువాయి)

ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

(మొదటి తరువాయి)

రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ- బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి? ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు.

## తెలుగు పంచాంగం 9/3/2025,ఆదివారం



సూర్యోదయం: ఉదయం 6:32
సూర్యాస్తమయం: సాయంత్రం 6:21
చంద్రోదయం: మధ్యాహ్నం 1:11
చంద్రాస్తమయం: రాత్రి 2:59 (మార్చి 10)
చంద్ర మాసం - పక్షం
మాసం: ఫాల్గుణ మాసం
పక్షం: శుక్ల పక్షం
తిథి (చంద్ర దినం)
ఏకాదశి: మార్చి 9 ఉదయం 7:45 నుంచి మార్చి 10 ఉదయం 7:44 వరకు
నక్షత్రం (జన్మ నక్షత్రం)
పునర్వసు నక్షత్రం: మార్చి 9 రాత్రి 11:55 వరకు
పుష్య నక్షత్రం: మార్చి 9 రాత్రి 11:55 నుంచి మార్చి 11 రాత్రి 12:51 వరకు
అశుభ సమయాలు (వర్జ్య కాలాలు)
రాహుకాలం: సాయంత్రం 4:52 నుంచి 6:21 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:26 నుంచి 1:55 వరకు
దుర్ముహూర్తం: సాయంత్రం 4:46 నుంచి 5:33 వరకు
వర్జ్యం: ఉదయం 8:13 నుంచి 9:53 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:02 నుంచి 12:50 వరకు
అమృతకాలం: రాత్రి 9:28 నుంచి 11:06 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:55 నుంచి 5:43 వరకు

# మాడుగులలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్యలు





**మాడుగుల, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల పోలీస్ స్టేషన్ సిబ్బంది గస్తీ నిర్వహణలో, అనుమతుల్లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ పర్యావరణానికి హానికలుగజేస్తున్న ట్రాక్టర్లపై చర్యలు తీసుకున్నారు. అప్పారెడ్డిపల్లి కేఎల్ఐ 183 కాలువ వద్ద బుధవారం ఉదయం గస్తీ నిర్వహిస్తున్న సతీష్ కుమార్, సూర్యం అనే పోలీసులు నాలుగు మట్టి ట్రాక్టర్లను పరిశీలించారు. ట్రాక్టర్ల డ్రైవర్ల వద్ద ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని గుర్తించి, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. మొదటి ట్రాక్టర్ టీఎస్06యూఏ3275 కు డ్రైవర్ దోనాల నరసింహ మరియు యజమాని బోదాసు రాములు. రెండవ ట్రాక్టర్ ఏపీ24టీబీ 4850 కు డ్రైవర్ మరియు యజమాని రమావత్ రవి. మూడవ ట్రాక్టర్ టీఎస్07 యుకే0863 కు డ్రైవర్ మరియు యజమాని కాస లింగం. నాలుగో ట్రాక్టర్ టీఎస్19టీఏ0151 కు డ్రైవర్ మరియు యజమాని రమావత్ రవి అని గుర్తించారు. ఇక మాన్య తండా పరిధిలో నర్సంపల్లి వాగు వద్ద మరో ఘటనలో, ట్రాక్టర్ల ట్రాలీల్లో నిండు ఇసుకతో అక్రమ రవాణా జరుగుతుండగా, టీఎస్07యూకే5254 ట్రాక్టర్ డ్రైవర్ నేనావత్ రమేష్ మరియు టీఎస్07యూకే1875 ట్రాక్టర్ డ్రైవర్ కొప్పుల శ్రీను ఎటువంటి అనుమతుల్లేకుండా పని చేస్తున్నట్లు గుర్తించారు. ట్రాక్టర్లను, డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్రమ రవాణా కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరుగుతున్నాయి. పర్యావరణానికి నష్టం కలిగించే ఈ అక్రమ చర్యలపై పోలీసులు తమ కఠిన వైఖరిని స్పష్టంచేశారు.

# ఆమనగల్లు లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్**




**కడ్తాల్,మార్చి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రాగి జావా కేంద్రాన్ని శనివారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాటసారులు, ప్రయాణికులకు రాగిజావను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కడ్తాల్ లో ఏర్పాటు చేసే అంబలి కేంద్రానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున 120 రోజులపాటు రాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రాగి జావా కేంద్రం వారు చేస్తున్న సేవలకు నిదర్శనం అని అన్నారు. అంబలి కేంద్రానికి సహకరిస్తున్న దాతలు అందరికీ ఆయన అభినందించారు. ప్రతిరోజు 400 మందికి పైగా బాటసారులకు రాగి జావా అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి డి మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవియా నాయక్, లయన్స్ సభ్యులు గంప శ్రీను, సురేష్, శ్రీకాంత్, దూదే రాజేందర్, ప్రకాష్, కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ 320ఏ జిల్లా గవర్నర్‌గా డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక




**సికింద్రాబాద్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కందుకూరు కు చెందిన ప్రఖ్యాత వైద్యుడు డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ 320ఏ జిల్లా గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సికింద్రాబాద్‌లో జరిగిన 9వ వార్షికోత్సవంలో ఈ ఘనత సాధించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లైన్ ఆర్. సునీల్ కుమార్, మల్టిపుల్ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ డి. కోటేశ్వరరావు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి 2007-08లో లయన్స్ క్లబ్ స్థాపించి, సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. సమాజ సేవకు అంకితభావంతో కృషి చేస్తూ, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడి స్థాయి నుంచి గవర్నర్ స్థాయికి ఎదిగారు. ఆయన పట్టుదల, నిబద్ధత, అంకితభావం అందరికీ ప్రేరణగా నిలిచిందని పాస్ట్ గవర్నర్ గంగపురం చెన్నకిషన్ రెడ్డి ప్రశంసించారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలతో పాటు, కర్ణాటక ప్రాంతంలోని 90 క్లబ్బులు కలిపి 320ఏ జిల్లా గా ఏర్పాటయ్యాయి. డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి ఈ క్లబ్బుల సేవా కార్యక్రమాలను సమన్వయం చేస్తూ, తన కొత్త బాధ్యతల కోసం సిద్ధమవుతున్నారు. ఆమనగల్ స్పాన్సర్ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు సభ్యులు, మహేంద్ర రెడ్డి విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా లీడర్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, ప్రెసిడెంట్ లక్ష్మా రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మలకు అపురూప సన్మానం

**-పి ఆర్ టీ యూ వనపర్తి శాఖ**




**వనపర్తి,మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఆర్టీయూ టీఎస్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళామూర్తులను(అమ్మలను) అపురూపంగా సన్మానించారు. శ్రీమతి చెన్న పద్మ, పద్మావతి, జమునా రాణి పి ఆర్ టీ యూ -టీ ఎస్ రాష్ట్ర బాధ్యుల చేతుల మీదుగా పి ఆర్ టి యు -టీ ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయంలో చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా డాక్టర్ ఏకే కమేర్ రెహమాన్ సంఘ సేవకురాలు,శ్రీమతి బక్షి ప్రసన్నలక్ష్మి ( క్లాసికల్ డాన్సర్ ), శ్రీమతి శివ పార్వతి ఏ ఎస్ ఐ,శ్రీమతి రాణి ( భరోసా ఎ ఎన్ ఎమ్),శ్రీమతి సుమిత్ర ఉపాధ్యాయురాలు,శ్రీమతి రమాదేవి ఉపాధ్యాయురాలు లకు వారు చేసిన విశిష్ట సేవలకు గాను సంఘపక్షాన శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కడ్తాల్,మార్చి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి సుజాత నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా గ్రామ సభలకు అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, పాల్గొని మహిళా సాధికారత గురించి ,వారి పట్టుదల గురించి ,వివిధ రంగాలలో మహిళలు సాధించిన కృషి, విజయాలను గుర్తుచేశారు. ఈ దినోత్సవం ఒక ప్రత్యేక వేదిక అని చెప్పుకోవాలని అన్నారు. స్త్రీ దేవుని అత్యంత శక్తివంతమైన సృష్టి. ఆ సృష్టి వెనుక కూడా ఉన్నది ఒక స్త్రీయే. ఒకప్పుడు సమాజంలో స్త్రీలను చాలా తక్కువగా అంచనా వేసేవారు. పురుషులకంటే బలహీనంగా భావించేవారు. జీవితాన్ని సృష్టించే శక్తి ఉన్న స్త్రీ.. పురుషులతో సమానంగా ఏ పనైనా చేయగలదని అన్నారు. ఇప్పుడు వృత్తిపరమైన రంగంలో కూడా మహిళలు ఉన్నత శిఖరాలను చేరుకుంటున్నారని తెలిపారు. అనంతరం మహిళా గ్రామ సభలో పాల్గొన్న మహిళలను అభినందించారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచు గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి,లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, బీసీ మండలాధ్యక్షుడు వెంకటేష్,మాజీ కో ఆప్షన్ జహంగీర్ బాబా, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,జహంగీర్ అలీ,ఏఎన్ఎం పుష్ప, అంగన్వాడీలు, ఆశాల,గ్రామపంచాయతీ కార్యదర్శి అలాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించి, మెమెండోలను అందజేశారు. హౌస్ కీపింగ్ ఉద్యోగినులకు ప్రత్యేకంగా చీరలు బహుమతిగా ఇచ్చారు. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడమే సమాజంలో శాంతి నెలకొనే ప్రధాన మార్గమని తెలిపారు. తల్లి, భార్య, చెల్లి, కూతురుగా అనేక బాధ్యతలను నెరవేరుస్తున్న మహిళల గౌరవానికి పెద్దపీట వేయాల్సిన అవసరముందని అన్నారు.



## మనోగతం

# శక్తి రూపేణ సంస్థిత – మహిళా సాధికారతతోనే వికసిత భారతం

మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

నేను ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి యువతతో కలవడం, వారి ఆకాంక్షలను తెలుసుకోవడం, నా అనుభవాలను పంచుకోవడం, భవిష్యత్ దిశగా వారికి దిశానిర్దేశం చేయడాన్ని నా కర్తవ్యంగా ముందుకు సాగుతున్నాను. ఈ సమయంలో ఓ విషయం నన్ను ఎంతగానో ఆకట్టుకునేది. ఏ విద్యాసంస్థ కార్యక్రమానికి వెళ్లినా, అక్కడ మంచి ప్రతిభ చూపిన వారికి నా చేతుల మీదుగా అవార్డులు అందింపజేసేవారు. ఆ సమయంలో నా చేతుల మీదుగా అవార్డులు అందుకునే వారిలో... ఎక్కువ శాతం (65 శాతానికి పైగా) ఆడపిల్లలే ఉండేవారు. అవకాశం ఇస్తే... వారు ఏ విధంగా ఎదగగలరు అనే విషయానికి ఇదే ఉదాహరణ. విద్యా రంగంలోనే కాదు, నేడు అనేక రంగాల్లో మహిళా సాధికారత ఫలాలు మనం చూస్తూనే ఉన్నాం. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చెప్పిన ఓ మాట నాకు జ్ఞప్తికి వస్తోంది.

**"మహిళలు ఇతరులపై ఆధారపడకుండా, తమ జీవితాలను తాము నియంత్రించుకోగలిగే విధంగా, తమ సవాళ్ళను తామే పరిష్కరించుకునే విధంగా సాధికారత పొందాలి"**

ఈ ఆకాంక్షలోని ఆంతర్యాన్ని ఈతరం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మహిళా సాధికారత, స్త్రీ స్వేచ్ఛను అనేక కోణాల్లో ఆలోచించి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా సంప్రదాయవాదులం అని చెప్పుకుంటూ మహిళా స్వేచ్ఛకు అడ్డంకిగా మారుతున్న ఆలోచనా విధానాల్లో మార్పు రావలసిన అవసరం ఉంది. భారతీయ సంస్కృతి స్త్రీని శక్తి స్వరూపంగా పూజించింది. "శక్తి రూపేణ సంస్థిత" అంటూ మన సనాతన ధర్మం అమ్మవారిని అభివర్ణించింది. ఇక్కడ నదుల పేర్లు స్త్రీ రూపాలే. భూమాత, ప్రకృతి మాత, చెట్టు తల్లి... ఇలా మనిషికి మేలు చేసే ప్రతిదీ అమ్మ స్వరూపంగా భావించాం. విద్యలకు సరస్వతి మాతను, వేదాలకు గాయత్రి మాతను, సంపదకు లక్ష్మీ మాతను, ధైర్యానికి పార్వతీ మాతను పూజిస్తాము. సీతారాములు, పార్వతి పరమేశ్వరులు, లక్ష్మీ నారాయణులు అంటూ అగ్రస్థానాన్ని అమ్మవారికే ఇస్తూ వస్తున్నాం. అంతేనా శివుడు అర్ధనారీశ్వరుడుగా సగభాగం అమ్మ వారికి ఇస్తే, శ్రీ మహావిష్ణువు గుండెల్లో నిలుపుకున్నాడు. ఇక్కడ మనం గమనించాల్సింది... ఇంతగా స్త్రీలను భారతీయ సంస్కృతి గౌరవించింది.

ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న భారతదేశం మీద కన్నేసిన పరాయి దేశాలు, మన సంస్కృతిని నాశనం చేసి, మన మీద పెత్తనం చేయాలని చూశాయి. అదే సమయంలో భారతదేశం మాత్రమే గాక... భారతీయ స్త్రీల సాధికారత సైతం చీకటిలోకి వెళ్ళి పోయింది. స్వరాజ్యం సాధించుకునే సమయానికి పరదేశీయులకు భయపడి ఏర్పాటు చేసుకున్న ఆంక్షలు సంప్రదాయాలుగా మారిపోయాయి. అవే మహిళా సాధికారతకు అడ్డంకిగా మారడం విచారకరం. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే... ముందుగా సమాజం ఆలోచనా దృక్పథంలో మార్పు రావాలి. "స్త్రీలను గౌరవించి, వారికి అధికారం ఇచ్చే దేశాన్ని అభివృద్ధి చెందిన మరియు నాగరిక దేశంగా భావించాలి" అన్న స్వామి వివేకానంద పలుకులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రపంచ శక్తిగా భారత్ ఎదిగే క్రమంలో ప్రధాన అడ్డంకిగా మారుతున్న వివక్షలు, అసమానతలకు వ్యతిరేకంగా యువతీ యువకులు గళం ఎత్తాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితి రావాలంటే ముందుగా "స్త్రీ విద్య" ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసరం ఉంది. పురుషుడి చదువు అతడికి మాత్రమే భవిష్యత్ ను ఇస్తే, స్త్రీ విద్య మొత్తం కుటుంబ అభివృద్ధికి బాటలు వేస్తుంది. మహిళలు విద్యావంతులు కావడం వల్ల శిశు మరణాల రేటు తగ్గుతుంది. కుటుంబ ఆరోగ్యం మెరుగు పడుతుంది. పిల్లల పోషణ, ఆరోగ్యంతో పాటు వారి విద్య పరమైన అవకాశాల మీద సానుకూల ప్రభావం ఏర్పడి అనేక సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ప్రారంభించిన బేటీ బచావ్ – బేటీ పఢావ్, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు సమాజంలో మార్పునకు బీజాలు వేశాయి. నేను నెల్లూరు వెళ్ళినప్పుడు స్వర్ణభారత్ ట్రస్ట్ కు వచ్చి, నన్ను కలిసే చాలా పేద కుటుంబాలు ఈ పథకాల వల్ల తమకు ఎలాంటి ఉపయోగాలు లభించాయో తెలియజేస్తుంటే ఎంతో ఆనందంగా ఉంటుంది.

స్వరాజ్యం సముపార్జించుకుని 75 సంవత్సరాలు దాటిన తర్వాత కూడా మహిళా విద్య, మహిళా సాధికారత లాంటి అంశాల మీద మాట్లాడాల్సిన పరిస్థితి రావడం ఓ విధంగా బాధాకరమే. అయితే గతే పదేళ్లుగా మొదలైన మార్పులు ప్రజా ఉద్యమాలుగా రూపు దాల్చి, వికసిత భారత సాకారం దిశగా ముందుకు సాగుతుండటం ఆనందదాయకం. ప్రపంచ వ్యాప్తంగా అనేక పెద్ద దేశాలతో పోల్చి చూస్తే, భారత్ సాధించిన మహిళా సాధికారత వేగం ఆశ్చర్యం కలిగించకమానదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం మహిళా భద్రత, మహిళా సాధికారతను మరింత కీలకంగా భావించి ముందుకు సాగడం వల్లనే ఈ మార్పు సాధ్యమైందని భావిస్తున్నాను. ఈ స్ఫూర్తిని ప్రజలు కూడా అందిపుచ్చుకోవాలి. సమాజంలో నేటికీ అక్కడక్కడా కనిపిస్తున్న లైంగిక హింస, అసమానతలు, బాల్యవివాహాలు, నిరక్షరాస్యత, సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటివి మహిళాసాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్నాయి. లింగ వివక్ష సమసిపోవడమే ఈ సమస్యకు మేలైన పరిష్కారం. నా దృష్టిలో మహిళా సాధికారతకు నిదర్శనం మహిళలకు సమానంగా ఆస్తి హక్కు, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు వంటివే. సమాజం ఆలోచనా ధోరణిలో మార్పు ద్వారానే ఇది సాధ్యమౌతుంది. సమాజం ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చి వచ్చి, మహిళా శక్తిని బలహీన పరుస్తున్న కొన్ని అంశాల్లో పునరాలోచన జరగాలని సూచిస్తూ... మహిళామణులు విద్య, సాధికారతలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగి, వికసిత భారత నిర్మాణాన్ని ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను.

జైహింద్..

మీ
**ముప్పవరపు వెంకయ్యనాయుడు**
**మాజీ ఉపరాష్ట్రపతి**



## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.


మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**–మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



**కడ్తాల్, మార్చి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేటి సమాజంలో మనిషి ప్రశాంతంగా జీవించాలి అంటే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమస్పల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతి రెండో శనివారం సత్యనారాయణ రథోత్సవం జరుగుతుంది. ఈ రెండో శనివారం అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి సత్యనారాయణ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ తోపాటు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, శంకర్, డైరెక్టర్ సేవ్య నాయక్ ,గిరిజన నాయకుడు హన్మ నాయక్, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, నాయకులు సక్రు, మోహన్, శ్రీను ,జే డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, కృష్ణయ్య, రాజు గౌడ్ ,శ్రీరాములు, రామకృష్ణ, జగన్ ,పవన్, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఆమనగల్, మార్చి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదర్భంగా ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ శ్రీపతి రజితమ్మ, అంగన్వాడి టీచర్స్ , రేషన్ డీలర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ కార్మికులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలకు శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు




**కల్వకుర్తి, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత హర్షోల్లాసంగా నిర్వహించబడ్డాయి. మిత్ర ఫౌండేషన్ తరఫున విద్యార్థినులు కుట్టు మిషన్లు నేర్చుకోవడానికి ఒక కుట్టు మిషన్ అందజేయడం ద్వారా వారికి ఉపాధి ప్రాధాన్యత కల్పించే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల టీచర్లందరినీ ఘనంగా సన్మానించి, వారి కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చంద్రకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి అంజి గౌడ్, పాఠశాల యాజమాన్యం, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అభివృద్ధికి గొప్ప అడుగు

**ఆమనగల్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా సిద్ధమైన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు త్వరలోనే రూపుదిద్దుకుంటోంది. మొత్తం 765.28 చ.కి.మీ. విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న ఈ ఫోర్త్ సిటీ, ప్రాంతీయాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించనుంది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్సీడీఏ) ఆధ్వర్యంలో మహేశ్వరం, ఆమనగల్, కడ్తాల్, కందుకూరు, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాలు ఈ కొత్త నగర పరిధిలోకి రావనున్నాయి. ఏకంగా 7 మండలాల్లోని 56 గ్రామాలు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో గ్రామాల భౌగోళిక స్వరూపానికి కొత్త మార్పులు రానున్నాయి. ప్రత్యేకంగా ఆమనగల్ నుంచి 2, మహేశ్వరం నుంచి




2, మంచాల నుంచి 3, ఇబ్రహీంపట్నం నుంచి 8, కడ్తాల్ నుంచి 6, యాచారం నుంచి 17, కందుకూరు నుంచి 18 గ్రామాలు ఎఫ్సీడీఏ పరిధిలోకి చేరనున్నాయి. ప్రాజెక్టు నిర్వహణకు 90 కొత్త పోస్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, మిగిలిన 56 ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల అందుబాటులో ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, సంక్షిప్త కాలంలోనే ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరిచే దిశగా పనిచేయనుందని, ప్రభుత్వ అటు గ్రామాలను, ఇటు నగరాభివృద్ధిని సమన్వయం చేసేందుకు చురుకైన చర్యలు తీసుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అనేక అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించనుందని ప్రతిపాదకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# షాద్ నగర్ లో ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**షాద్ నగర్, మార్చి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలువురు మహిళలను కేశంపేట మహిళా మాజీ జెడ్పిటిసి తాంధ్ర విశాల శ్రావణ్ రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ మహిళలకు ఘనంగా సన్మానించి సత్కరించారు. సమావేశంలో మహిళల అభిప్రాయాలను వారి మనోభావాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. పస్తులు ఉండైనా సరే తన కన్న బిడ్డలకు పట్టడన్నం పెట్టె త్యాగమూర్తి అమ్మా అని కొనియాడారు. ఏ స్వార్థం లేని



మహిళలు తమ కుటుంబం సమాజం కోసం రాత్రింబవళ్లు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతుంటారని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా ఎదుగుతున్నారని ముఖ్యంగా రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళలది గొప్ప పాత్ర అని అన్నారు. నేటి సమాజంలో దాడులు దౌర్జన్యాలు దుర్మార్గాలు మహిళల పట్ల అకృత్యాలు ఎక్కువయ్యాయని వీటిని సమూలంగా చట్టాల ద్వారా పెకిలిస్తామని అన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో మిగిలిచేష్టలు వెటకారాలకు గురవుతుండడం బాధాకరమని సమస్యలు ఉన్నచోట కొంగు నడుముకు చుట్టి ధైర్యాన్ని కూడగట్టుకుని ఎదిరించాలని వీరనారీగా తన సత్తా చాటాలని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు.

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకోవాలి






**-విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి**

**-లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప**

**-ఘనంగా తుర్కయంజాల్ లార్డ్స్ స్కూల్ 20వ వార్షికోత్సవం**

**ఇబ్రహీంపట్నం, మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నతంగా చదువుకోవాలని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప సూచించారు. శుక్రవారం సాయంత్రం తుర్కయంజాల్ లార్డ్స్ స్కూల్ లో 20వ వార్షికోత్సవ వేడుకలు లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీలత, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సెక్రటరీ కొత్తకుర్మ శివకుమార్, 21వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మలు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ... ఎన్ని తరాల వారికైనా తరగని ఆస్తి విద్య అని, అది ఎంత పంచితే అంత పెరుగుతుందని అన్నారు. దీనికి స్కూల్ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతగానో అవసరమని అన్నారు. పిల్లల రోజువారి కార్యకమాలపై ద్రుష్టి పెట్టాలని, పౌష్టిక ఆహారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు నేటి సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు,టీవీలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రణాలిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృంద అహర్నిశల కృషి,పిల్లల పట్టుదల మా ఈ విజయానికి కారణాలన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... లార్డ్స్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి ముందు వరుసలో ఉంటామని తెలిపారు. ఏకాగ్రతతో చదివి విజయ శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత మాట్లాడుతూ.. విద్య అనేది నిరంతరమైన ప్రక్రియ అని అన్నారు. మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీ కృతులవుతున్నారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బెర్లు వెంగల్ రెడ్డి, ఇంచార్జి రేఖ, ఉపాధ్యాయు బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి... జాతీయ శక్తి

**– షాద్‌నగర్ మహిళా పోలీసులకు బిజెపి సన్మానం**



**షాద్‌నగర్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో మహిళా పోలీసులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మహిళా ఎస్సైలు, కానిస్టేబుళ్లకు పూలమాలలు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీవర్ధన్ రెడ్డి, మహిళలు భూగర్భ మైనింగ్ నుంచి అంతరిక్ష పరిశోధన వరకు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తుచేశారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీసు సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రతి మగవాడు, ప్రతి మహిళను కుటుంబ సభ్యురాలిలా గౌరవిస్తే సమాజం మరింత భద్రతతో కూడుకున్నదిగా మారుతుందని అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావాన్ని తగ్గించడం కోసం సమాజం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మల్చలం రాము, నర్సింహా, గజ్జల ప్రవీణ్, సత్యనారాయణ, కాసోజు శివ, గోపాల్ నాయక్, లింగయ్య, కిరణ్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మహిళా ఎస్సై సుశీల, హెడ్ కానిస్టేబుల్ పద్మ, శిరీష, తిరుపతమ్మ, రమాదేవి, రాజేశ్వరి వంటి పోలీసులను సన్మానించి, ప్రత్యేక బహుమతులు అందించారు. మహిళా సాధికారతకు ఈ కార్యక్రమం మద్దతు తెలిపి, దిశానిర్దేశం చేసింది. ఇది మహిళల కృషి, ధైర్యం, నిబద్ధతకు గౌరవాన్ని చాటిచెప్పింది

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బాధ్యత మహిళలపై ఉంది

**-గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి,మార్చి 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సంస్కృతి సంప్రదాయాలను కాపాడే బాధ్యత మహిళలపై ఉంది అని శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. నాటి నేటి మహిళలకు వ్యత్యాసాలు గమనిస్తే నేటి మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ పాశ్చాత్య సంస్కృతియో, గ్లోబలైజేషన్ విధానాలకో తెలియదు కానీ ముఖ్యంగా భారతీయ మహిళలు మన సంస్కృతిక సాంప్రదాయాలను పాటించడంలోను ముందు తరాలకు అందించడంలోనూవెనుకబడుతున్నారు. దేశ భౌగోళిక పరిస్థితులను బట్టి, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయ దుస్తులు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వంటి విషయాలలో మహిళలు దృష్టి సాధించాలని ఆరోగ్య భారత్ ఆరోగ్య ప్రపంచాన్ని నిర్మించాలని ఆయన అన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర

**-మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత**

**-అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు**

**-చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు**

**-మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి**





**వనపర్తి,మార్చి 08( నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహిళా దినోత్సవంసందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్దులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు.

మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డివృద్ధులకు స్వయంగావడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు.వాసంతి మాట్లాడుతూ కె.సి.ఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీలేని రుణాలు,కె.సి.ఆర్ కిట్టు ,ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పద్దారని అన్నారు.నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,నందిమ ల్ల.శారద, ప్రమీలమ్మ, సుదర్శనమ్మ, మణెమ్మ, శివమ్మ,ఈశ్వరమ్మ,గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు.రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్.అలేఖ్య, భారతి ప్రేమ్ నాథ్ రెడ్డిజిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్,వనంరాములు,రాళ్ళ.కృష్ణయ్య,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,మాణిక్యం, దిలీప్రెడ్డి, జగన్నాథంనాయుడు, గంధం.పరంజ్యోతి, చిట్యాల .రాము, గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ బీజేపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



**నాగర్ కర్నూల్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, బీజేపి పార్టీ కార్యాలయంలో ఘనంగా మహిళా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులను సన్మానించి, వారి కృషి, ధైర్యం, నిబద్ధతను ప్రశంసించారు. మహిళలు సమాజంలో ఆత్మగౌరవంతో జీవిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, అన్యాయాలను రూపుమాపేందుకు మహిళా శక్తిని మేలుకొలపాలని పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ కోసం మహిళలు పోరాడాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మహిళా మణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపి కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారు. మహిళా మూర్తులను సన్మానించి, స్వీట్స్ పంచిపెట్టారు. నారాయణ చారి, లక్ష్మణ్, నాగేందర్ గౌడ్, ఆంజనేయులు, టౌన్ జనరల్ సెక్రటరీ ఛవ్వ ప్రమోద్ కుమార్, కొత్త యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎర్రోళ్ల రాఘవేందర్



**కద్తాల్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కద్తాల్ మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మహిళా మణులను శాలువాలతో సన్మానించి, వారి కృషిని ఘనంగా అభినందించారు. తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, ఈ వేడుకలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, ప్రపంచంలో మనుగడకు మహిళల సాహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళల సాధికారత, సమానత్వం, హక్కుల కోసం పోరాటం అవసరమని, అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధి సాధించడమే సమాజ ప్రగతికి మార్గమని తన ప్రసంగంలో వెల్లడించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పరిధి మరియు నాగర్ కర్నూలు జిల్లాలోని మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సమాజంలో మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం సాధించడంలో ప్రజా ప్రభుత్వ నిబద్ధతను గురించి మాట్లాడారు. మహిళలకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యతను అందజేయడంతో పాటు, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా స్వయం సమృద్ధి పొందడానికి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సృష్టికి మూలం అయిన అమ్మలు, అలుపెరుగని శ్రమతో నారీశక్తి సమాజ అభివృద్ధికి మూలస్థంభాలుగా ఉన్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు మరియు వారి హక్కుల కోసం పోరాటం చేయడంలో సమాజం మరింత శ్రద్ధ చూపాలని, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలిచే విధంగా మహిళల ప్రాధాన్యతను గుర్తించాలన్న సందేశం ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కృషికి అభినందనలు తెలియజేశారు.

# వెల్దండలో విషాదం

**– 8 ఏళ్ల బాలుడు ఆత్మహత్య**

**వెల్దండ, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలోని అల్లం తోట బావి తండాలో 8 ఏళ్ల బాలుడు చరణ్ ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఈ రోజు మధ్యాహ్నం చరణ్ బట్టల ఆరేసే తాడుతో ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గ్రామస్థులు ఈ సంఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## అచ్చంపేటలో మహిళా దినోత్సవ వేడుకలు

**– మహిళా సాధికారతకు పునరుద్దీపం**



**అచ్చంపేట, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలో సిబీఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించడమే లక్ష్యమని, వారి ఆర్థిక మరియు సామాజిక బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంక్షేమ పథకమూ మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, వారి సాధికారతకు దోహదం చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహిస్తామని, ధైర్యంతో సమస్యలను ఎదుర్కొనే తత్వం అలవరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజితతో పాటు మహిళా సంఘాల సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు వివిధ రంగాల మహిళలు పాల్గొన్నారు.

# నేడు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**కల్వకుర్తి, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలను ఈ నెల 9న ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు.
ఈ ఎంపికలు తెలంగాణ స్టేట్ 4x400 మీటర్ల విలేజ్ ఛాంపియన్‌షిప్ కోసం హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్, కొల్లూరు వద్ద ఈ నెల 23న నిర్వహించబోయే పోటీలను దృష్టిలో ఉంచుకుని జరుగనున్నాయి. ఎంపికల్లో 400 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తారు.
వయో పరిమితులు:
అండర్ 14 బాలురు
అండర్ 16 బాలురు - బాలికలు
అండర్ 18 బాలురు – బాలికలు
అండర్ 20, మరియు వయోజన పురుషులు –మహిళలు
క్రీడాకారులందరూ తమ పుట్టిన తేదీ ధృవపత్రాలతో హాజరుకావాలనీ, ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంపిక ద్వారా రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం పొందవచ్చని తెలియజేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న సివిల్ కోర్ట్ సీనియర్ జడ్జ్ శ్రీదేవి మరియు జూనియర్ జడ్జి కావ్య,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, విద్యార్థినులకు రెండు లక్షల రూపాయల విలువైన REUSABLE సానిటరీ న్యాప్‌కిన్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీల గౌరవం సమాజ ప్రగతికి దారితీస్తుందని, వారు కుటుంబాలకే కాకుండా దేశ అభివృద్ధికి వెన్నెముకలుగా ఉంటారని అభివర్ణించారు. మహిళల కలలకు చేయూతనిచ్చి వారికి నిజమైన గౌరవాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి, జూనియర్ జడ్జి కావ్యలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ప్రతిపాదనను ప్రశంసించి, మహిళల సాధికారతపై విలువైన సందేశాలను పంచుకున్నారు. మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య, మిత్ర ఫౌండేషన్ చంద్రకాంత్ రెడ్డి, శృతిలయ కల్చరల్ అకాడమీ చిత్తరంజన్ దాస్ వంటి ప్రముఖులు, ఫౌండేషన్ సభ్యులు సందీప్, జగన్, శ్రీకాంత్, కళాశాల ఉపాధ్యాయులు మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువ నాయకుడు తేజస్వీ సూర్య వివాహ రిసెప్షన్‌కు ఆహ్వానం

**– పూలు, బోకెలు, పొడి పండ్లు తీసుకురావద్దు అని ప్రజలకి విజ్ఞప్తి**
**– పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువనేత**



**బెంగళూరు, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీజేపీ ఎంపీ మరియు యువ నాయకుడు తేజస్వీ సూర్య తన వివాహ రిసెప్షన్ సందర్భంగా కీలకమైన సామాజిక సమాచారం పంచుకున్నారు. ఆయన పేర్కొన్నట్లు, భారతదేశంలో ప్రతి సంవత్సరం నిర్వహించే కోటికి పైగా వివాహాలలో 85% పుష్ప బుక్కెలు మరియు పొడి పండ్లు వేడుక ముగిసిన 24 గంటల్లో వృథా అవుతున్నాయి. తేజస్వీ సూర్య, శివశ్రీ వివాహ రిసెప్షన్‌లో పుష్ప బుక్కెలు లేదా పొడి పండ్లు తీసుకురావడం కాకుండా, ఆ సేవలు వృథా కాకుండా వాటిని ఆదా చేయమని విజ్ఞప్తి చేశారు. ఈ పుష్పాలు మరియు పొడి పండ్ల విలువ సంవత్సరానికి రూ.315 కోట్లుగా ఉంటుందని తెలిపారు. పూర్వకుల మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసినట్లు చెప్పారు. ఈ వేడుక మార్చి 9న ఉదయం 11 గంటలకు బెంగళూరు ప్యాలెస్ గ్రౌండ్స్‌లోని వృక్ష వద్ద జరుగనుంది. అందరి ఆశీర్వాదాలను పునీతంగా పొందేలా ఎదురు చూస్తున్నామని ఆయన చెప్పారు.

## కోహిర్ మండల్ లో మాదిగల డప్పుల ప్రదర్శన

**జహీరాబాద్ మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈరోజు కోహిర్ మండల మాదిగల దప్పులు ప్రదర్శన కార్యక్రమంలో మండల స్థాయిలో వచ్చి పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మాదిగల డప్పుల ప్రదర్శనకు వచ్చి పెద్ద ఎత్తున పాల్గొన్న డం జరిగింది డప్పుల ప్రదర్శనలు కోహిర్ మండల నుంచి వచ్చిన మాదిగ యువకులకు పెద్దలకు అందరికీ మాదిగల పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేసిన ప్రతి మాదిగ ఉద్యమకారులకు మన ఐక్యతను చాటి చెప్పుకోవాలన్న భావన కలిగింది సంతోషంగా డప్పుల దరువులతో ఎమ్మార్పీఎస్ నినాదంతో మాదిగల హక్కును వినియోగించడం జరిగింది

# స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకుంటే గమనం లేదు





**యాచారం మార్చి 08(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
స్త్రీ లేకుంటే అసలు సృష్టే లేదు. తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తారు మహిళలు. అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు . హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో తాడిపర్తి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి గ్రామపంచాయతీ మహిళా కార్మికులను పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిఐ కృష్ణంరాజు మాట్లాడుతూ....సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చి ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. గ్రామ పరిశుభ్రతలో నిత్యం మాలిన వ్యర్థాలతో సహాహనం చేస్తున్న స్వచ్ఛతకు ప్రాధాన్యతను వహిస్తున్న మహిళా సిబ్బందిని గౌరవించడం గౌరవప్రదమన్నారు . మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తేజం రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ పుట్టినరోజు వేడుకలు







**ఇబ్రహీంపట్నం,మార్చి 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని సంఘీ నగర్ లో డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి మాజీ రాజ్యసభ సభ్యులు, వార్త దినపత్రిక అధినేత గారి పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహంలో పుట్టిన రోజు వేడుకలు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ తూర్పు డివిజన్ అధ్యక్షులు కుంచారపు రాజు గుప్తా ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్‌ను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, అందజేసి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు కొక్కొండ చంద్రశేఖర్ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి. రవీందర్ గుప్త, ఆర్యవైశ్య మహాసభ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పసునూరి వినోద్ కుమార్ గుప్త, యాచారం మండలం అధ్యక్షులు విరబొమ్మల శ్రీనివాస్ గుప్త పాల్గొని గిరీష్ కుమార్ సంఘిని ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మక్త మాదారంలో మహిళా దినోత్సవ వేడుకలు



**కద్తాల్, మార్చి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కద్తాల్ మండలంలోని మక్త మాదారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ మహిళా సంఘం సభ్యులు, సిఏలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారి కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు బోల్లం నరేష్ గౌడ్ పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని మహిళా మణుల కృషి, సేవలను గుర్తించి, వారికి గౌరవం అందించడం ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.